# అమెరికాలో తెలుగు కుటుంబరావు

• పిప్పళ్ళ సూర్యప్రకాశరావు (మోర్గాన్‌టౌన్ యు.ఎస్.ఎ.)

అమెరికాకి వచ్చిన తర్వాత పిల్లలు, పెళ్లాం బొత్తిగా చెడిపోయా రనిపిస్తుంది అవ్వు డప్పుడు కుటుంబరావుకి. నా హీరోకి మీరు ఏ పేరైనా పెట్టుకోండి వరవాలేదు. నేను కుటుంబరావు [కు.రావు] అని ఎందుకు అంటున్నానంటే అమెరికాలో వదేళ్ల పాటు ఉంటూ కూడా, తెలుగు భార్యతోనే కాపురం చేస్తూ, తెలుగు పిల్లల్ని భరిస్తున్న మామంచివాడు నా హీరో అని చెవ్పడం కోసం. ఈ మధ్యనే అతనికి ఎదురుతిరుగుతున్న పెళ్లాం, పిల్లల మీద ఉడుకుమోత్తనంగా ఉంది. ఛ! ఛ! వరిస్థితులు మారేటట్టు కనిపించడం లేదు. ఒక్కోసారి అతగాడికి కోవం విపరీతంగా వచ్చేసి అర్జెంటుగా ఇక్కడ నుంచి ఇండియాకి జెండా ఎత్తేయా లనిపిస్తుంది. ఎంచక్కా ఆంధ్రాలో ఇంటి దగ్గరుంటే తనకంతా రంగరంగ వైభోగమే. పెళ్లాం చేత కాళ్లు వట్టించుకోవచ్చు. కొడుకు చేత, కూతురు చేత సేవలు చేయించుకోవచ్చు.

"అమ్మాయి కాస్త మంచినీ ళ్లివ్వు, ఒరేయ్ అబ్బాయ్ కాగితం వడిపోయింది కాస్త తీసిస్తావు" అనొచ్చు. అదే తన అమ్మా, నాన్న దగ్గరుంటే ఇక ఛెవ్పక్కర్లేదు. పిల్లలు, పెళ్లాం కుక్కిన పేనుల్లా ఉంటారు. అప్పుడు వీ ళ్లందర్నీ కసితీరా "ఎక్కడ చచ్చారర్రా?" అని కూడా తిట్టేయవచ్చు. అదే అలా అని ఈ అమెరికాలో అంటే తనని వీళ్లు చంపేస్తారేమో కూడా! ఇంతలో తండ్రి గుర్తొచ్చాడు. 'ముసలాడు నిజంగా గట్టి పిండం' అని తండ్రిని పొగుడుకున్నాడు కు.రావు. అమెరికాకు వచ్చినా తండ్రి అందరిచేత సేవలు చేయించుకుని, తిట్లు తిట్టి మరీ వెళ్లిపోయేడు ఇండియా.

అయినా అమెరికన్ వాతావరణం పెళ్లాం, పిల్లలకు మరింత స్వేచ్ఛ నిచ్చింది. ఛ! ఛ! అమెరికన్లకు కూడా బుద్ధి లేదు. బొత్తిగా పిల్లలు, పెళ్లాలకు బుద్ధి చెవ్పనందుకు వాళ్లమీద కోవ్పడిపోయ ాడు. 'వాళ్లేం చేస్తారు పాపం? ఎంతమంది పెళ్లాలో, ఎంతమంది పిల్లలో!' కోకేనుకున్నాడు తనలో. వక్క ఇంట్లో ఉన్న పీటరు విన్నాడేమోనని నాలు క్కరుచుకున్నాడు కూడా కు.రావు. తను తండ్రికి సేవలు చేశాడు. న్యాయంగా ఆలోచిస్తే తనకు తన పిల్లలు సేవలు చెయ్యాలి. ఇండియాలో ఉంటే వీళ్లు తవ్పక తనకు సేవలు చేసేవాళ్లు. వీ ళ్లందర్నీ అమెరికాకి తీసుకువచ్చి ఆ సేవల ఛాన్సుకాస్తా పోగొట్టేనుకున్నా డనిపిస్తుంది తనకు. తెలుగు పేవర్లు, వుస్తకాలు తెప్పించుకునో, పురాణాల్ని తెలుగులో చదివి వినిపించో, తెలుగు సినిమాలు చూపించో వీళ్లను నయాన్నొ భయాన్నొ దారిలోకి తీసుకురాకపోతే ఇవా తన వని హుళక్కేననీ అనుకున్నాడు.

** ** **



తెలుగు సినిమాని వీడియోలో కు.రావు సకుటుంబంగా చూస్తున్నాడు. ఇంతలో పక్కింటి అమెరికన్ స్నేహితుడు - పీటరు కుటుంబంతో సహా కూడా వచ్చాడు. కష్టపడి వంద మైళ్లు కార్లో వెళ్లి తీసుకువచ్చాడు మిత్రుడు గోవిందరావు దగ్గర - వేడి వేడిగా ఆంధ్రా నుంచి అప్పుడే దిగాయి ఆ సినిమాలు. ఆంధ్రాలో ఆ సినిమాలకి టిక్కెట్లు దొరక్క కొట్టుకు చచ్చిపోతున్నారట. దేశం [ఇండియా] వెళ్లిన పెళ్లాం ఆ రోజే వచ్చింది పాపం గోవిందరావుకి. "వెధవా! ఆ మాత్రం అర్థం చేసుకోవురా. నేను ఆవురావురుమంటూ పెళ్లాం కోసం ఎదురుచూస్తుంటే ముహూర్తం పెట్టినట్టు నువ్వు ఈ రోజే తగలడాలా. రెం డ్రోజులు ఆగితే నేనే తెచ్చి ఇస్తాన్రా తెలుగు వీడియో కేసెట్లు" అని కూడా హామీ ఇచ్చాడు గోవిందరావు.

అయినా ఆగలేదు కుటుంబరావు. పెళ్లయి పాతికేళ్లయినా వెధవకి పెళ్లాం మీద మోజు పోలేదు అని కసిగా విసుక్కుని అర్జెంటుగా గోవిందరావు ఇంటికెళ్లి తెలుగు కేసెట్లు పట్టుకొచ్చి, బలవంతంగా కుటుంబాన్ని కూర్చోబెట్టి తెలుగు సినిమాని చూపిస్తున్నాడు కు.రావు.

అంతకుముందే ప్లాన్లు వేసుకున్నాడు. బాత్ రూమ్ వంకతో ఎక్క డెక్కడ వీడియోని 'పాజ్'లో పెట్టాలో కూడా నిర్ణయించుకున్నాడు. తెలుగు సినిమా అన్న తర్వాత ఎక్కడో చోట మొగుడుగారు పెళ్లాం చెంప ఛెళ్లు మనిపించకపోడు. అప్పుడు ఎక్కువసేపు 'పాజ్'లో పెట్టాలి. ఇంకా-

హీరోయిన్ "నేను మీ చరణదాసిని. మీ పాదాల చెంత నా కింత చోటివ్వండి !" అన్నచోటల్లా-

తల్లిదండ్రుల కాలు ఒత్తుతున్న కొడుకూ, కూతుళ్ల ఘట్టాలు వచ్చినప్పుడల్లా - 'పాజ్'లో పెట్టాలి అనుకున్నాడు.

కాని ఇంతలో-

"అబ్బో ఎంత కమ్మగా ఉందిరో నీ దెబ్బ ఆహా ఓహో ఆహా ఓహో..."

అంటూ హీరోయిన్ మైకంతో కళ్లు మూసుకుని ఒళ్లంతా తిమ్మిరెక్కినట్టు గడ్డిమీద తెగ పొర్లుతోంది.

"అహః నీ యమ్మ అహః నీ అబ్బ... ఒహో నీ యమ్మ ఒహో నీ అబ్బ" అంటూ పాట సాగుతూనే ఉంది.

"డాడీ వాట్ డజిట్ మీన్ కమ్మగా... దెబ్బ" అడిగింది చిన్నారి కు.రావు రెండో కూతురు - పారూ ఉరఫ్ పార్వతి. బిక్కచచ్చిపోయాడు కు.రావు. తండ్రి మాట్లాడకపోయేటప్పటికి "మమ్మీ! నువ్వయినా చెప్పు" అంది తల్లిని కుదుపుతూ.

"దెబ్బ అంటే ఇది" అని ఒక్క టేసింది సుగుణ. ఆ దెబ్బ తనకే తగిలినట్టు బాధపడిపోయింది ఆంధ్రానుంచి కొత్తగా వచ్చిన కు.రావు అత్తగారు. బేర్‌మని ఏడవడం ప్రారంభించింది పసిపిల్ల. పిల్లకి కావాలనే తన పేరు పెట్టుకుని కసికొద్దీ పిల్లను కూతురు బాదుతుందని ఆంధ్రా అత్త [ఆ. అత్త]గారి అనుమానం. అదే అల్లుడైతే మరీ బాధపడిపోతుం దావిడ. అత్త కోపం దుత్తమీద చూపించినట్టు, అల్లుడు అప్పుడప్పుడూ తన పేరు పెట్టుకున్న పిల్లను కొడుతూ తనమీద కోపం తీర్చుకుంటున్నాడేమో నని ఆ.అత్తకు తీరని సందేహం.


"అది కాదు" అంది పదిహేనేళ్ల హేమ. ఏదో అర్థమైనట్టుగా అ దోలా నవ్వింది కూడా ముసిముసిగా. అమెరికాలో పెరిగే పదిహేనేళ్ల కూతురికి అది అర్థమైపోయిందని కాదు బాధ. తెలుగులో కూడా వచ్చి శృంగారం అర్థమైపోయిందని ఆ ఇల్లాలి బాధ. దానికి తోడు ఎదుగుతున్న కూతురికి తెలుగు సంస్కృతి గురించి గొప్పగా చెప్పి ఆడపిల్లలు అక్కడలా నడుచుకోవాలని చెపుతూంది తను ఇప్పు డిప్పుడే. 'అమ్మా! ఇదేనా అక్కడ



## ● యత్ర నార్యస్తు దండ్యన్తే...

అమెరికాలో ప్రతి 15 సెకన్లకు ఒక మహిళ చావు దెబ్బలు తింటోంది. ప్రతి రోజూ అయిదుగురు మహిళలు ఈ హింస కారణంగా మరణిస్తున్నారు.

అమెరికన్ కళాశాలల్లో మానభంగం సర్వసాధారణ మైపోయింది. 32 కళాశాలలోని 6159 మంది విద్యార్థులను ప్రశ్నించగా ప్రతి ఆరుగురు విద్యార్థినులలో ఒకరు మానభంగానికి బలైపోవటమో, ఆ ప్రయత్నాలకు గురికావటమో సంభవించిందని ఒక సర్వే వెల్లడించింది. అమెరికాలో ఒక బాలికకు 14 ఏళ్లు వచ్చాయంటే మానభంగం ప్రమాదం పొంచి ఉం దన్నమాటే!



నుంచి నేర్చుకోవాలి?' అన్నట్టుగా ఎదిగిన తన కూతురు ముసిముసిగా నవ్వుతుంటే ఆ నవ్వులు ములుకులుగా గుచ్చుకుంటున్నాయి సుగుణకు.

కేసెట్ మార్చాడు కు.రావు.

"లేవ మంటావా నన్ను లేవమంటావా..." అని గట్టిగా అరుస్తూ తొడల నాట్యం చేస్తూ ఓ చిన్నారి నెమ్మదిగా 'నిద్దుర లేవమంటావా' అంది ఆరో చరణంలో. జుగుప్స కలిగించేలా ఉంది ఆ నృత్యం.

"లేవడం అంటే ఏమి టమ్మా" అంది కు.రావు చిన్నారి.

"నోర్మూసకుని చూడు." కోపంగా అన్నాడు కు.రావు.

ఆ. అత్త, సుగుణ ఏదో సర్ది చెప్పబోయారు.

"వద్దు ఆపేయండి" అన్నాడు కు.రావు. ఆ అర్థింపుల్లో నిస్సహాయత, విసుగు కూడా ఉన్నాయి.

కు. రావు అత్తగారు సినిమాలు మొదలవకముందు వక్కింటి పీటరు కుటుంబాన్ని ఆంధ్ర సంస్కృతి గురించి ఊదరగొట్టి వదిలిపెట్టింది.

"ఇన్ ఆంధ్రా బాయ్ ఆర్ గరల్ నో మారేజ్ నో టచ్" అంది అంతకు ముందే. ఆవి డర్థం ఏమిటంటే పెళ్లి కానిదే పిల్లా పిల్లాడు అసలు ముట్టుకోరని. ఆవిడ మాటలు ముందు అర్థం కాని మేరీ - పీటరు పెళ్లాం - నోరెళ్లబెట్టింది. అప్పుడు మేరీ చెయ్యి పట్టుకుని "నో మేరేజ్ నో టచ్" అంది మళ్లీ ఆ.అత్త కళ్లు అ దోలా తిప్పుతూ.

"ఓ దట్ టచ్" అని ముసిముసిగా నవ్వింది మేరీ.

మూడో రీల్లో సైడ్ హీరోయిన్ కడుపుతో కనిపించింది.

"డిడ్ దే మేరీ?" అంది మేరీ.

'తల్లిదండ్రులు ఒప్పుకోరు కాబట్టి నెల తప్పిపోయిందని చెప్పి ఒప్పించారట' అని సర్ది చెప్పిం దావిడ.

మరో కేసెట్:

గుర్రాల డెక్కల చప్పుడు.

గుర్రాల మీద కౌబాయ్ డ్రెసుల్లో మనుషులు తెలుగులో మాట్లాడుకుంటూ వచ్చారు.

"అమ్మా! మన క్కూడా కౌబాయ్ లుండేవారా?" అంది కు.చిన్నారి పాపా.

"గోపాల దట్ ఈజ్ లార్డ్ శ్రీకృష్ణ ఈజ్ ఏ బిగ్ కౌబాయ్" అంది ఆంధ్రా అత్త.

కు.రావు, వారి సతీమణి గుటకలు మింగుతున్నారు. ఇంతలో వెనకాల సంగీతంతో సహా కాపీ కొట్టిన కొన్ని హాలివుడ్ దెబ్బలాట దృశ్యాలు కొట్టొస్తున్నట్టు కనిపిస్తున్నాయి. ఇంతలో మేరీ కూతురు లిసాకి ఒక పెద్ద ధర్మసందేహం ముంచుకు వచ్చింది. లిసా చూసిన చాలా అమెరికన్ సినిమాల్లో ఇండియన్స్ ఉన్నారు. వాళ్లని 'రెడ్ ఇండియన్స్' అంటారు. లేదా 'నేటివ్ ఇండియన్స్' అనో లేక 'అమెరికన్ ఇండియన్స్' అని గాని అంటారు. కాని 'ఈ ఇండియన్ సినిమాలో ఇండియాలోని భాష మాట్లాడుతూ కౌబాయ్ డ్రెస్సుల్లో కనిపించిన వాళ్లు ఏ జాతి వాళ్లు' అన్న అనుమానం పట్టుకు పీకుతోంది. వాళ్ల డాడీని అదే అడిగింది.

"ఆర్ దే ఇండియన్స్?" అడిగింది లిసా.

"ఎస్" అంది ఆంధ్రా అత్త కలిగించుకుని.

"బట్ దే ఆర్ టాకింగ్ సమదర్ లాంగ్వేజ్."

"దే ఆర్ నాట్ నేటివ్ ఇండియన్స్" అన్నాడు పీటరు.

మరో సినిమా:

వెంటనే సీను మారి ఏమైందో ఏమిటో అప్పటివరకూ సీను సీనుకి పాటలు పాడుతూ చీర మార్చిన హీరోయిను హీరోతో దెబ్బలాడుతుంది. అంతే పుస్తెల తాడును పుటుక్కున తెంచి హీరో మొహాన్న కొట్టింది హీరోయిను. మన కు.రావు ఖంగుతిన్నాడు.

ఒక ముడి వంద సంవత్సరాలు, మూడు ముళ్లు వెయ్యేళ్లు, 'త్రీ నాట్స్ థౌజెండ్ ఇయర్స్' అని, ముప్పయి ఏళ్ల క్రితం తను మెళ్లో కట్టించుకున్న మంగళసూత్రాన్ని చూపించి అప్పటిదాకా ఆంధ్రా పెళ్లిళ్ల గురించి ఉపన్యాసం దంచిన ఆంధ్రా అత్తగారు కూడా కుక్కిన పేనయిపోయారు. పాపం ఏ మాట కామాట చెప్పుకోవాలి. సుగుణ కూడా కొంచెంసేపు బిత్తరపోయింది. తనూ చెప్పింది కూడా పీటర్ ఫామిలీకి. 'ఇండియన్ మారేజెస్' గురించి చాలా గొప్పగా. చాలా పార్టీలలో 'ఇదేమిటి?' అని మంగళసూత్రాన్ని అమెరికన్‌లు అడిగినప్పుడు భారత స్త్రీ దాన్ని ఎంత పవిత్రంగా చూసుకుంటుందో తను చెప్పింది. వయసొచ్చిన పిల్ల ఎక్కడ చెడిపోతుందోనని సుగుణ కూడా ఈ మధ్యనే 'ఒక మొగాడికి ఒకే పెళ్లాం' థియరీ గురించి, కూతురికి ఆంధ్ర సాంప్రదాయ వివాహాల గురించి, దాంట్లో ఉన్న మంచిని గూర్చి సచ్చచెప్పడం మొదలెట్టింది. అప్పుడేనా ఇవన్నీ అన్నట్టు వింటుపోతూ చూస్తుంది సుగుణ.

మరో కేసెట్:

"లవ్ మీ లవ్ మీ అండ్ కిస్ మీ కిస్ మీ... ..." అని హీరోయిను హీరో మీద మీద పడుతూ అడుగుతోంది. హీరో మీద పడి దొర్లుతోంది.

ఈ దెబ్బతో సినిమాలలో ఉన్న ఆంధ్ర సంస్కృతి పూర్తిగా ఆ అమెరికన్ ఫామిలీకి అర్థమైపోయింది. కాని దుబాసీ ఆ. అత్తగారు "నో! నో!" అంటూ ఏదో చెప్పబోయారు. వెంటనే వీరావేశంతో కుటుంబరావు పెళ్లాన్ని గదిలోకి లాక్కెళ్లి కాళ్లు పట్టుకున్నంత పనిచేశాడు.

"చూడు, మళ్లీ మీ అమ్మగారు మొదలెట్టారు అనువాదం. ఇండియన్స్ గురించి చారిత్రక సత్యాలను తారుమారు చేసే విధంగా జవాబు లిస్తున్న మీ అమ్మగారికి ఇవే నా జోహార్లు. అంతటితో ఆగక ఆమె "కిస్ మీ కిస్ మీ"ని కిస్‌మిస్ పళ్లుగానూ, "లవ్ మీ లవ్‌మీ"ని లవంగాలుగానూ అనువాదం చేసి, ఆంధ్రా అంతా సుగంధద్రవ్యాల మయం అని వర్ణించి, కొలంబస్ అందుకే ఇండియా వెళ్లబోయాడు అన్న చారిత్రాత్మక సత్యాన్ని అబద్ధాలను కప్పిపుచ్చుకోవడం మీ అమ్మగారు జోడించేసారంటే ఇక మన పరువు దక్కినట్టే. ఆ "కిస్‌లు లవ్వులు" ఇంగ్లీషని, దానికి అనువాదం అఖ్ఖర్లేదని చెపుతావా మీ అమ్మగారికి?" కాస్త కటువుగానే అన్నాడు కు.రావు.

** ** **

"పిన్నిగారికి అమెరికా నచ్చిందాండీ?" అడిగింది సుమతి ఆ.అత్తగారి

గురించి కు.రావుని.

"అమెరికా నచ్చింది. అమెరికా ఇంగ్లీమ నచ్చిం దావిడకు. ఇంగ్లీమ వాయించి వడేస్తుం దావిడ ఇప్పుడు."

"అంటే?" అర్థం కానట్టు అడిగింది నుగుణ.

"ఏముం దమ్మా! వచ్చిన మర్నాడే నాకోసం ఫోన్ చేసిం దావిడ. సెక్రటరీ 'హేంగ్ ఆన్ ఎ సెకండ్' అందట - కొంచెం ఆగండి అని అమెరికన్ వరిభావలో నీకు తెల్సు కదా.

'నీ కెంత ఒళ్లు పొగరే. ఒక్క క్షణంలో నన్నే ఉరేనుకోమంటావుటే! నాకూ ఇంగ్లీమ వచ్చు నీకే కాదు" అని వచ్చీ రాని ఇంగ్లీమలో చెడామడా తిట్టేసిందంట మా అత్తగారు.

"అంతెందుకు?

"వక్కింటి పీటరు పెళ్లాం ఒకసారి మా అత్తగారితో ఏవేవో మాట్లాడి వెళ్లిపోతూ 'టేక్ కేర్' అందట. అమెరికన్లు మాట్లాడుకుని వెళ్లిపోతూ 'టేక్ కేర్' అని అనుకుంటారు అని మా అత్తమ్మగార్కి ఎంత నచ్చచెప్పినా వినిపించుకోవడం లేదు.

"అంతే!

"చూశావుటే దాని కెంత పొగరే. మన ఇంటి కొచ్చి నన్నే జాగ్రత్త అని వెళ్లిపోయింది. మళ్లీ రాని చెవుతాను దాని వని" అందమ్మా ఆవిడ. అంతటితో ఆగలేదు. ఇండియా నుంచి తెచ్చిన అట్లకాడను ఎక్కడ పెట్టేవే అని వెతకడం మొదలెట్టిం దావిడ. నేను కంగారువడి ఎక్కడ కాల్చి వక్కింటావిడకు వాత పెడుతుందోనని నేనే దాచేశాను" అన్నాడు కు.రావు.

నుమతి నవ్వాపుకోలేక చెంగు అడ్డం పెట్టుకుని మరీ నవ్వుతుంది.

"అమెరికన్ ఇంగ్లీమ పైత్యం బాగా ఆవిడకు ముదిరిపోయింది. 'శ్రీకృష్ణా-గోపాలా-ఈజ్ ఎ గ్రేట్ కౌబాయ్' అంటూ అమెరికా అంతా లెక్చర్ టూర్‌లు ఇస్తారట" అంటూ ఛాన్స్ దొరికింది కదా అని [పెళ్లాం, అత్తగారు అక్కడ లేరు కూడా కదా మరి] ఆవిడ మీద వీర జో కొకటి పేల్చేశాడు.

ముగ్గురూ వగలబడి నవ్వుకున్నారు.

ఇంతలో లోపల ఫోన్ మోగితే నుమతి లోవలికి వెళ్లింది.

"అది నరేగాని ఏమిటో ఇలా తగలడ్డారు మహానుభావులు?" అడిగాడు గో.రావు.

"ఏడువు మొహం పెట్టకు. నీ ఏకాంతానికి భంగం ఏర్పడుతుందని నీ గోల. ఎక్కువసేపు ఉండనులేరా కక్కుర్తి వెధవా" అని తెలుగు వీడియోల గోడును వివరించాడు కు.రావు.

అంతా విన్న గో.రావు గొంతు నవరించుకుని ఇలా అన్నాడు-

"ఒరేయ్ నీకేమైనా బుద్ధన్నది ఏడిసిందా. మొదటి తప్పు తెలుగు సినిమా చూపించి పిల్లలకీ, పెళ్లానికీ బుద్ధి చెప్పా లనుకోవడం. అన్ని తెలుగు సినిమాలు నువ్వు అనుకున్నట్టుగా నీతులతో నిండి ఉండటంలేదు. అనలు కొన్ని బూతులు నేర్పకుండా ఉంటే చాలు - నీతులు నేర్పినంత వుణ్యమని కొంద రంటారు. అనలు నువ్వు ఆంధ్రా ఎప్పుడు తగలడ్డావు? ఒకసారి వెళ్లి చూడు నీకే తెలుస్తుంది. వంజాబులో 'గ్రీన్ రివల్యూషన్' అయితే ఆంధ్రాలో 'బ్లూ రివల్యూషన్' అయింది. ఇప్పుడు అవుతోంది కూడా.

## హ్హామెరికా జ్యోకు



### మతి మరుపు

ప్రొఫెనరు గారు బయాలజీ క్లానుకి కాగితం నంచీతో నహా చక్కా వచ్చారు.

"ఈ రోజు కప్ప..." అంటూ బ్యాగులో చెయ్యి పెట్టి పైకి తీశాడు కప్పని. కాని సాండ్ విచ్ చేతి కొచ్చింది! దానికేసి అర్థం కానట్టు చూస్తూ తల గోక్కున్నాడు. "మరైతే మధ్యాహ్నం నేను లంచికి తిన్నదేమి టబ్బా!" అర్థం కాలే దాయనకి.


క్లాను గొల్లుమంది.

సేకరణ : కె.రా.

"నకుటుంబంగా చూడవల్సిన చిత్రం అనేవారు పూర్వం. అంటె 'కుటుంబాన్ని తీనుకురా బాబూ వరవాలేదూ' అని అర్థ మన్నమాట. ఇప్పుడు మునలాళ్లు కూడా 'ఆరేనుకోబోయి పారేనుకున్నా' వన్న పాటకు హాళ్లో ఈలలు వేస్తున్నారు కాబట్టి హాలు వాళ్లు ఇప్పుడు అలా రాస్తున్నారని నేను అనుకోను. ఇందులో ఓ చిక్కు ఉంది. విలువలు మారిన మన నమాజంలో 'ఎ' నర్టిఫికేట్ వస్తే పూర్వం సినిమా పెద్దలు మనను కష్టపెట్టుకునేవారు. ఇప్పుడు రాకపోతే ఆరు రేవు సీన్లు పెట్టినా ఎందుకు "ఎ" నర్టిఫికేట్ ఇవ్వలేదనీ, తను నష్టపోతాననీ ప్రొడ్యూనర్ ఎదురుదెబ్బలాట. చూసే ప్రేక్షకుల అభిరుచి మారినప్పుడు వాళ్లు మాత్రం ఏం చేస్తారులే?

"అయినా అమెరికాలో వస్తున్న అన్ని సినిమాలూ మంచివా? కాదు. ఇక్కడ ఇప్పుడు వస్తున్నవి కూడా కొన్ని దయ్యాలూ, భూతాలు, పురుగుల సినిమాలు. కంప్యూటర్లు కప్పలు, తేళ్లుగా మారిపోవడం మనం చూస్తున్నాం. వీటికంటే నే నెప్పుడో చూసిన విఠలాచార్య సినిమాలు కొన్ని కోట్ల రెట్లు నయమని నే నంటాను. ఇంకొన్ని సినిమాలు వట్టి సెక్స్ సినిమాలు. ఇక్కడ కూడా సినిమాలు, టీ.వీ.లు పిల్లలను పాడుచేస్తున్నాయని అని అందరూ విమర్శ చేస్తున్నారు.

"మొన్న స్పేన్ [SPAN]లో - పొలిటికల్ న్యూస్ నెట్‌వర్క్‌లో - మాంచి ప్రోగ్రాం వచ్చింది. చూశావా? ఆ చర్చలో సినిమాలు, టీ.వీ.లు అమెరికా దేశ నంన్కృతిని పాడుచేస్తున్నాయన్న విమర్శ వచ్చింది. దానికి నమాధానంగా ఇక్కడ అమెరికన్ మోషన్ పిక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాబోలు ఓ చక్కటి మాట చెప్పాడు. 'టికెట్ అనే బలమైన ఆయుధం ప్రేక్షకుల చేతుల్లో ఉంది. అది కొనుక్కోకుండా మా డబ్బాలు మాకు వెంటనే వంపించేయమనండి. ఇంకో చిత్రం నేను అలా తీస్తే చెప్పుచ్చుకుని కొట్ట'మన్నాడు. చెత్త సినిమాలు బహిష్కరించిననాడు మనకు చెత్త సినిమాలు రావు అన్నాడు. చూస్తున్నారు కాబట్టి తీస్తున్నారో, లేక తీస్తున్నారు కాబట్టి చూస్తున్నారా అన్నది కూడా చర్చనీయాంశమైన విషయం" కు.రావు కళ్లప్పగించి వింటున్నాడు.



### ● విద్యుద్భకానురులు!

అమెరికా వారి 'ఎయిర్ కండిషన్' వెర్రికి హద్దులే లేవు. మొట్టమొదటి సారిగా 1922లో ఒక సినిమా హాలులో 'ఎయిర్ కండిషన్' సౌకర్యం కల్పించారు. 70 ఏళ్లలో ఈ వెర్రి ఎంత ముదిరిందంటే వేసవి కాలం మూడు నెలల్లో అమెరికన్లు 'ఎయిర్ కండిషన్' కోసం ఖర్చు పెట్టే విద్యుత్తు మొత్తం చైనా జనాభా ఏడాది పొడవునా ఖర్చు పెట్టే విద్యుత్తుతో నమానం! చైనా జనాభా అమెరికా జనాల కన్నా నాలుగు రెట్లు ఎక్కువ!

"నువ్వు ఈ వారం "ఇండియా ఎబ్రాడ్" చూశావా?

"ఈసారి మసాలా సినిమాలకు జాతీయ బహుమతులు ఇవ్వలేదట. అమెరికాలో కూర్చుని అసలు తెలుగు సినిమా అయితేనే చాలు చూడటానికి అని ఆశపడే చాలామందికి మంచిదా, చెడ్డదా ఆ సినిమా అనేది పెద్ద సమస్యగా తోచకపోవచ్చు. నా బోటి తెలుగు పిచ్చివాడికి మరీను.

"ఇప్పుడు నీ కిక్కడ వచ్చిన చిక్కల్లా గొప్పలు చెప్పుకోవడం. మన పురాతన సంస్కృతి చాలా గొప్పదే కాని, మన ప్రస్తుత నడవడిలో పురాతన విలువలు ప్రతిబింబించడం లేదు. మన ప్రస్తుత పరిస్థితులను చిత్రీకరించే సినిమాలూ అలానే ఉంటున్నాయి. మనం అమెరికాలో కూర్చుని మా తాతలు నేతులు తాగారు మా మూతులు వాసన చూడండి అంటే ఈ అమెరికాలో మన మూతులు 'చ్యూయింగ్ గమ్' కంపు కొడతాయి. 'మా సినిమాలు చాలా గొప్పవి. మా సినిమాలు మా సంస్కృతికి ప్రతిబింబాలు' అని ఎవడు నిన్ను గొప్పలు చెప్పుకోమన్నాడు? అనుభవించు వెధవా అనుభవించు. దానికి తోడు మన తెలుగు సినిమాలకు నీ ఆంధ్రా అత్తగారు ఆంగ్లానువాదం. భేషుగ్గా ఉంది" అన్నాడు గోవిందరావు గీతోపదేశం చేస్తున్న శ్రీకృష్ణుడిలా.

"స్వామీ !

"అమెరికాలో ఇరవై ఏళ్లుగా ఉంటూ కూడా తమరు తెలుగు సినీ నిర్మాణంలో ఉన్న మర్మాల్ని సునిశితంగా నాకు వినిపించి నా కళ్లు తెరిపించారు. నా కున్న సినీ [వ్యా]మోహాన్ని తొలగించారు. నాకు తెలుగు సినీ జ్ఞానోదయమైంది.

"నేను ధన్యుణ్ణి దేవదేవా! నా కిప్పుడు మహాప్రసాదంగా ఓ వంద పూతరేకులు, ఒక సీసా గోంగూరపచ్చడి, ఒక సీసా ఆవకాయి, మరో సీసా కారంపొడి, ఓ సీసా కందిపొడి కొట్టించండి. మా మోర్గాన్ టౌన్‌లో ఉన్న తెలుగు వాళ్లమంతా మీ పేరు చెప్పుకుని, మీ సినీ గీతోపదేశ మహాప్రసాదంగా పంచుకుని మేము చరితార్థు లవుతాము" అన్నాడు మోకరిల్లి కు.రావు. క్రింద పడవేసిన తెలుగు కేసెట్‌లను మళ్లీ చేత్తో పట్టుకొన్నాడు కూడా కు.రావు !

అలా లేచిన కు.రావుకి-

ఆ లివింగ్ రూమ్‌లో క్రితంసారి అమెరికా వచ్చిన తెలుగు సినీ నిర్మాతలు, హీరో, హీరోయిన్లతో గో.రావు తీయించుకున్న వివిధ సైజుల్లో ఉన్న ఫోటోలు గిరగిరా తిరిగి అతనికి మరింత కనువిప్పు కలిగించాయి!

నాటక ఫక్కీలో ఉన్న ఆ ఇద్దరి మిత్రుల్ని చూసి,

"మళ్లీ మొదలెట్టారూ డ్రామాలు? క్రిందటిసారి ఈ ఊళ్లో ఉన్న తెలుగు వాళ్లకు డిన్నర్లు లంచంగా ఇచ్చి నేను, సుగుణ మీ పౌరాణిక నాటకాన్ని బలవంతంగా చూపించాము. మీ నాటకాన్ని చూసినవాళ్లు ఆ తిన్న తిండి సంవత్సరమైనా ఇంతవరకూ అరగలేదని కంప్లయింట్లు. మన దసలే అమెరికా తెలుగు. దానికితోడు మీరు వేసింది పౌరాణిక నాటకం. మామీద మీ కంత కోపంగా ఉంటే మమ్మల్ని ఏడిపించేదేదో ఆ సాంఘికం నాటకంతోనే చేయండి?" అని సలహా ఇచ్చింది సుమతి.

"వెళ్లొస్తాన్రా" అన్నాడు కు.రావు ఇంక అక్కడ పరువు దక్కదని.

"వెళ్లు. ఆ తెలుగు కేసెట్లు అక్కడ పెట్టి మరీ వెళ్లు. నా పెళ్లాం పది వేల మైళ్లనుంచి తెచ్చిన తెలుగు పచ్చళ్లు, పొడులు, పూతరేకులు అయిపోయేవరకూ మళ్లీ రాకు. వచ్చావో నీ కళ్లు పోతాయి. వెనక్కు తిరక్కుండా వెళ్లి కారు స్టార్టు చెయ్యి. ఎడమవైపు తిరిగితే ఇంటర్ స్టేట్ 79 నార్త్ వస్తుంది. ఓ వందమైళ్లు అలా వెళ్లి ఎక్సిట్ 55 తీసుకుని, అయిదో నంబరున్న ఇల్లు దగ్గర నీ రథాన్ని ఆవు. తలుపు తీసి నీ కోసం పరితపిస్తున్న ఇల్లాలితో భోజనం అరగించు. మళ్లీ నువ్వు ఈ జన్మలో తెలుగు కేసెట్లు అడిగావో నీ తల వెయ్యి చెక్క లవుతుంది జాగ్రత్త" అని హెచ్చరించాడు గోవిందరావు.

"అలాగేలేరా బేతాళా !" అంటూ కారు స్టార్ట్ చేశాడు కుటుంబరావు.

## గీతా గోవిందం — AVM

